ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 06.08.2024 మధ్యాహ్నం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరకా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, పెప్సికో యాజమాన్యాలతో భేటీ కానున్నారు.

2. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

3. ఐటీ రంగం వృద్ధిపై దృష్టి కేంద్రీకరించి ఉద్యోగ నియామకాలు తగ్గిపోకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రభుత్వానికి సూచించారు.

4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లతో ఈ రోజు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## CM – WORLD BANK

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. పెట్టుబడులే లక్ష్యంగా పలు సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఈరోజు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. పెప్సికో యాజమాన్యంతో కూడా చర్చలు జరు పుతారు. అనంతరం హెచ్‌సీఏ ప్రతినిధులతో భేటీ ముగించుకొని న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ వెళ్లనున్నారు. నిన్న కాగ్నిజెంట్ సీఈఓతో పాటు సిగ్న కంపెనీ సీనియర్‌లతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. అనంతరం అమెరికాలో ఉన్న కాన్సల్ జనరల్ ఆఫ్ ఇండియాతో లంచ్ మీటింగ్‌లో పాల్గొన్నారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలియచేసింది.

(PN)

**SIDDIPET**

స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాల్లో  ప్రతి ఒక్కరు పాల్గొనాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త చెరువు వద్ద స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ , పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన జీవనం పొందగలమన్నారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాల్లో గ్రామాలు, పట్టణాలు, నగరాల్లోని ప్రజలు పెద్ద ఎత్తు పాల్గొని హరిత తెలంగాణను అభివృద్ధి పర్చుకోవలసి ఉందన్నారు.

(PTC)

**KTR**

తెలంగాణలో కొత్త ఐటీ ఉద్యోగాలు మూడింట ఒక వంతు  తగ్గిపోయాయని మాజీ మంత్రి కే.టీ. రామారావు తెలిపారు. 2022 -23లో లక్షా 27 వేల 594 ఉద్యోగాలను సృష్టించగా 2023-24లో కేవలం 40 వేల 285 కొత్త ఉగ్యోగాలు మాత్రమే వచ్చాయని ఎక్స్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ నుంచి ఐటీ ఎగుమతులు ప్రమాదకరంగా క్షీణించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అప్‌గ్రేడేషన్ ,  లా అండ్ ఆర్డర్ ఖచ్చితమైన నిర్వహణ రాష్ట్రంలో ఐటీ రంగం వృద్ధిని కొనసాగించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. ఈ రెండు రంగాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు.

(X)

**KONDA SUREKHA**

హరితనిధి,  ఎకో టూరిజం విధివిధానాలు , జంతు ప్రదర్శనశాలల నిర్వహణ  , ఉద్యానవనాల అభివృద్ధి పై  అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఈరోజు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి , అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్ , సంబంధిత శాఖల ఉన్నతాధికారులు

పాల్గొన్నారు. అడవులు ,  పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. ప్రభుత్వం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని అన్ని స్థాయిల్లో అమలు జరపాలని అధికారులను ఆదేశించారు. ఎకో టూరిజంను ప్రోత్సహించడానికి తీసుకోవలసిన చర్యలపై కూడా చర్చించారు.

(Desk)

KAVITHA

ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో దాఖలు చేసిన డిఫాల్ట్   బెయిల్  పిటీషన్ ను ఎమ్మెల్సీ కవిత వెనక్కి తీసుకున్నారు. లిక్కర్ పాలసీ కుంభకోణానికి సంబంధించి సీబీఐ కేసులో ఆమె బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు.   అయితే, వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో కోర్టు సూచన మేరకు కవిత పిటిషన్   ఈ రోజు వెనక్కి తీసుకున్నారు.

(Desk)

**CM – JAYA SHANKAR**

తెలంగాణ సాధనే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్  జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి ఆ యనకు నివాళి అర్పించారు. ఒకరిని యాచించడం కాదు,  ఇక్కడి ప్రజలే శాసించే తెలంగాణ కావాలి అన్న జయశంకర్ గారి మాటల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ,  పెద్ద సారు కోరుకున్న విధంగా తెలంగాణలో ప్రజాస్వామిక సంస్కృతిని ప్రజా ప్రభుత్వం తిరిగి నిలబెట్టిందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ,  బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు కూడా జయశంకర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు.

(PN)

**ALL PARTY MEETING**

బంగ్లాదేశ్ సంక్షోభం పరిణామాలపై కేంద్రప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అంశంపై ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశా న్ని ఏర్పాటు చేసింది. న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ ఈ అంశంపై నేతలకు వివరించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్ షా , పార్లమంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర మంత్రి, బిజెపి అధ్యక్షుడు జేపీ నడ్డా, ఈ సమావేశంలో పాల్గొన్నారు. లోక సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధి, టీఎంసీ నేత సుదీప్ బంధోపాధ్యాయ, ఎన్సీపి నేత సుప్రియా సూలే, ఆర్జేడీ నాయకురాలు మిసా భారతి, ఎస్పీ నేత ప్రొఫెసర్ రామ్ గోపాల్ యాదవ్, డిఎంకేకు చెందిన టిఆర్ బాలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

NSD

KISHAN REDDY:

హైదరాబాద్ నగరానికి స్థానికంగా ఆదాయం వస్తున్నప్పటికి, కేటాయింపుల్లో న్యాయం జరగడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపులను పెంచాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కోరారు. దేశంలోని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్ అన్నారు . సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్‌లోని పార్సిగుట్టలో.... MPLADS ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా నగరంలో మౌలిక వసతుల కల్పన కోసం అందరూ కృషి చేయాలి అన్నారు. హైదరాబాద్ నగరానికి స్థానికంగా ఆదాయం వస్తున్నప్పటికీ కేటాయింపుల్లో న్యాయం జరగడం లేదు కేటాయింపులు పెంచాలి అని తెలిపారు.పాతబస్తీ తోపాటు బస్తులలో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

PTC, HYD

**N SAGER**

నాగార్జున సాగర్ డ్యామ్ నిండు కుండను తలపిస్తోంది. ఎగువ నుండి 3.55 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో 20 గేట్లను ఎత్తి ఎడమ,కుడి కాలువ, ఎస్ ఎల్ బి సీ, జల విద్యుత్ ద్వారా 1.96 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. సాగర్

గరిష్ట నీటి మట్టం 590 అడుగులు , నీటి నిల్వ సామర్థ్యం 312 టి ఎం సీలు కాగా ప్రస్తుతం 584 అడుగుల్లో 294 టి ఎం సీల నీటి నిల్వను కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు.

(PTC-NL)

**SANGA REDDY**

సంగారెడ్డి పట్టణంలోని బీసీ గురుకుల బాలుర , బాలికల పాఠశాల , కళాశాలలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలలు , కళాశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం పాటించాలని, మెరుగైన పారిశుధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలువురు అధికారులు కలెక్టర్ తో పాటు తనిఖీల్లో పాల్గొన్నారు.

(PTC)